జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 13 | జనవరి | 2025 ◆ పేజీలు : 5

## జిల్లా ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 12 ( ప్రజాజ్యోతి )*

జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని...కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అన్నారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



# మాంజా... మహా డేంజర్

2 లో..


- చైనా మాంజాతో పొంచి ఉన్న ముప్పు
- మార్కెట్లో విచ్చలవిడిగా అమ్మకాలు
- ప్రభుత్వం నిషేధించిన ఆగని జోరు
- ఏటేటా సంక్రాంతికి మాయమవుతున్న పక్షులు
- మాంజాతో పక్షులతో పాటు మనుషులకు ప్రమాదమే
- సాదా మాంజానే వాడాలంటున్న నిపుణులు
- చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి
- గాలిపటం ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు మస్ట్
- చైనా మాంజాను ఉపయోగిస్తే చర్యలు తప్పవంటున్న పోలీసులు

సంక్రాంతి పండుగకు పది రోజుల ముందునుంచే పతంగులు జోరు జోరుగా ఎగరేస్తుంటారు. పండగ కూడా రానే వచ్చింది... కైట్స్ సందడి మొదలైంది.. చిన్నా, పెద్దా అంతా కలిసి పతంగులు ఎగురవేస్తూ చేసే హంగామా అంతా ఇంతా కాదు. పతంగి పైపైకి ఎగురుతుంటే... యువత తెగ ఎంజాయ్ చేస్తుంది. గాలిపటాల్లా గాల్లో తేలిపోతారు. ఇక పక్కవాడి కైట్ ను పేంచ్ వేసి గిలి చేస్తే ఆ కిక్కే వేరంటూ కాలర్ ఎగరేస్తారు. కానీ ఆ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ప్రాణాలను హరిస్తుందన్న విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. వీటి విక్రయాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా ఉంచిన అమ్మకాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.


◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## అంధకారంలో..
# గొల్లగూడెం బ్రిడ్జి రహదారి

**భయాందోళనలో మండల ప్రజలు**



2 లో... ▸



**డ్యూటీలో ఉన్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ పై వీరంగం**

**కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘటన**

# పోలీస్ కానిస్టేబుల్‌పై... అల్లరిమూకల దాడి

*కొత్తగూడెం క్రైమ్, జనవరి 12, ప్రజాజ్యోతి*

శనివారం రాత్రి బ్లూ కోర్ట్ విధులు నిర్వర్తిస్తున్న త్రీ టౌన్ కానిస్టేబుల్ పై పట్టణ పరిధిలోని హనుమాన్ బస్తి ఏరియాలో కొందరు అల్లరి మూకలు దాడికి పాల్పడిన ఘటన అందరిని నివ్వెరపోయేలా చేసింది. బ్లూకోల్ట్ విధులు నిర్వర్తిస్తున్న శేఖర్ అనే కానిస్టేబుల్ పై హనుమాన్ బస్తి ఏరియాకు చెందిన కొందరు ఆకతాయిలు కలిసి దాడి చేసి తీవ్రంగా కొట్టి పారిపోయిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ చికిత్స తీసుకుంటూ విశ్రమిస్తున్నట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ పై దాడి

మిగతా 2 లో... ▸

# మాంజా... "మహా" డేంజర్!!

**ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగకు పది రోజుల ముందునుంచే పతంగులు జోరు జోరుగా ఎగరేస్తుంటారు. పండగ కూడా రానే వచ్చింది... కైట్స్ సందడి మొదలైంది.. చిన్నా, పెద్దా అంతా కలిసి పతంగులు ఎగురవేస్తూ చేసే హంగామా అంతా ఇంతా కాదు. పతంగి పైపైకి ఎగురుతుంటే... యువత తెగ ఎంజాయ్ చేస్తుంది. గాలి పటాల్లా గాల్లో తేలిపోతారు. ఇక పక్క వాడి కైట్ ను పేంచ్ వేసి గిలిచేస్తే ఆకిక్కే వేరంటూ కాలర్ ఎగరేస్తారు. కానీ ఆ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ప్రాణాలను హరిస్తుందన్న విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. రసాయనాలు పూసిన చైనా మాంజాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా ముప్పు వాటిల్లుతుంది.సాదా మాంజానే వాడాలని నిపుణులు, ప్రభుత్వం సూచిస్తున్నా..మనం పెడచెవిన పెడతాం.వాటివల్ల జరిగే అనర్థాలు గ్రహించి చైనా మంజాను ఎవరికి వారే స్వయం ప్రకటితంగా నిషేదిస్తే ఈ రంగుల పండుగను మరింత కలర్ ఫుల్ గా మార్చుకోవచ్చు . వీటి విక్రయాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా ఉంచిన అమ్మకాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

### పదిరోజుల ముందు నుంచే పతంగుల సందడి..

సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది రోజుల ముందు నుండే పతంగుల సందడి మొదలైంది. దీనికి తోడు పాఠశాలలకు సెలవులు రావడం ఓవైపు.... మరోవైపు సంక్రాంతి పండుగ కావడంతో పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తుంటారు. పిల్లల ఇష్టాలకు అనుగుణంగా మార్కెట్లో కూడా వివిధ రకాల పతంగులను దుకాణదారులు అందుబాటులో ఉంచారు. డాబాలు, వీధులు, స్టేడియాలు, వివిధ ప్రాంతాల్లో పతంగులను సంతోషంగా ఎగురవేస్తున్నారు. పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే మంచిదని పలువురు సూచిస్తున్నారు. బంగ్లాపై ఎగరవేసేటప్పుడు పెద్దల సమక్షంలో ఎగురవేయడం మంచిది. డాబాలపై కాకుండా ఖాళి ప్రదేశాల్లో ఎగురవేస్తే ఇంకా మంచిదని పలువురు సూచిస్తున్నారు. గతంలో ఈ పతంగులను ఎగురవేసేందుకు కాటన్ మాంజాను వాడేవారు. కాని ఎగురవేసే సమయంలో కీంచ్ కొట్టి గిలి చేయడం ఓ పోటీతత్వంలా ఏర్పడడంతో గాజులా ఉండే మాంజ దారానికి డిమాండ్ పెరిగింది. దీంతో ప్రస్తుతం మార్కెట్లో ప్రమాదకరమైన చైనా మాంజా రాజ్యమేలుతుంది. రసాయనాలు పూసిన ఈ మాంజాతో మనుషులతో పాటు పక్షులకు కూడా ప్రాణాపాయం కలుగుతుంది.

### చైనాకు పతంగుల పండుగ..

సంక్రాంతి సందర్భంగా చైనాలో తయార వుతున్న ప్రమాద బరితమైన మాంజ్యాను స్వదేశంలో గాలిపటాలు ఎగురవేసేందుకు అమితంగా వాడడంతో ఈ దారం వెల్లువలా దిగుమతి అవుతుంది. దీంతో మన దేశంలోని సంక్రాంతి పండుగ చైనాకు ఓ ఆర్థిక పండుగగా మారుతుంది. అయితే ఈ దారం తయారీలో ప్రమాదబరితమైన రసయానాలు వాడడంతో మాంజ్యా తగిలి గాయపడిన బాల బాలికలకు నెలలతరబడి ఆపుండ్లు మానడం లేదని ఓ సర్వేలో తేలింది. ఈ ప్లాస్టిక్ చైనా దారంలో గాజు ముక్కలను ఇతర రసాయన విషాలను కలుపుతుంటారు. అందువల్ల ఈ దారం కత్తిలాగా మారుతుంది.చైనా మాంజాను ప్లాస్టిక్ దారానికి గాజుపొడి అది తయారు చేయడంతో గాలిపటం ఎగురవేసే వారికి, పక్కనున్న వారి చేతులకు గాయాలవడంతో పాటు చెట్లకు, కరెంటు పోల్స్ కు చిక్కుకోవడంతో మాంజాకు తగిలే పక్షులు, జంతువులు కూడా మృత్యువాత పడుతున్నాయి. అంతేకాదు రోడ్లపై బైకులపై వెళ్లేవారికి గాల్లో వేలాడుతూ వచ్చిన ఈ మాంజాతో గొంతుకలు కట్ అయిన సందర్భాలు కూడా జిల్లాలో చాలానే ఉన్నాయి. దీన్ని గ్రహించిన తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా వాడకాన్ని, అమ్మకాన్ని, నిల్వ ఉంచడాన్ని నిషేధించింది. 2017 జూలైలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ – ఎన్జీటీ దేశవ్యాప్తంగా చైనా మాంజాను నిషేధించింది. కానీ ప్రతి ఏడాది మకర సంక్రాంతికి ముందు చైనా మాంజాతో పాటు గాలిపటాలు కూడా చైనా నుండి వస్తూనే ఉన్నాయి. వ్యవస్థలు పూర్తి స్థాయిలో పని చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### సాదా మాంజానే వాడాలి..

పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాను కాకుండా సాదా మాంజానే వాడాలని నిపుణులు పేర్కొంటున్నారు. సాదా మాంజాతో పక్షులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవంటున్నారు. జీవరాశుల రేపటి శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ సాధారణ దారాలతోనే పతంగులు ఎగుర వేయాలన్న వాదన పలువురి నుంచి బలంగా వినిపిస్తుంది. ధర విషయంలోనూ సాధారణ మాంజా చైనా మంజా కంటే తక్కువే. ప్రతీ ఒక్కరూ ఎవరికి వారు స్వతహాగా దీనిని పాటిస్తే రేపటి జీవరాశుల సంక్షేమంతో పాటు ప్రస్తుత ముప్పును కూడా మనం అధిగమించవచ్చు . దీనితో పాటు స్వదేశి తయారీ వాడకాన్ని వినియోగించినవారమవుతాము.

### పతంగులు ఎగుర వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

– పతంగులు ఎగురవేసే చిన్నారులు డాబాల పైన ఎగురవేయవద్దు

–చుట్టూ గొడవలు లేని ఇండ్లపై ఎగరవేయడం మంచిది కాదు

– తప్పనిసరి అయితే పెద్ద సమక్షంలో చుట్టూ గోడలు ఉన్న డాబాలపైనే ఎగురవేయాలి

– కొందరు ఏకంగా రద్దీ ప్రాంతాల్లో గాలిపటాలను ఎగురవేస్తూ ఉంటారు.

–అలా చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది

– అతి ఎత్తయిన ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయడం మానుకోవాలి.

– పతంగులు తెగిపోయినప్పుడు చిన్నారులు వాటికోసం పరుగులు తీసే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి.

– పతంగులను ఉపయోగించే దారం, మాంజాను సీసం వివిధ రసాయనాల రంగులతో తయారు చేయడంతో కోసుకునే అవకాశం ఎక్కువగా ఉంది.

– దారం తెగి విద్యుత్ తీగలు, చెట్టు కొమ్మలకు గాని చుట్టుకున్నప్పుడు వాటిని తీసే సాహసం చేయవద్దు.

– దగ్గర లోని ఖాళీ ప్రదేశాలు మైదానాలను ఎంచుకొని ఎగురవేస్తే పండుగ మరింత ఆనందంగా ఉంటుంది.

– పతంగులను ఎగురవేసేటప్పుడు చిన్నారులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి.

–అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజాలను ఉపయోగించి పతంగులను ఎగుర వేయరాదు.



## చైనా మాంజా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

### – ఇల్లందు సిఐ . బత్తుల సత్యనారాయణ



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేసేందుకు చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. గాలిపటాలు విక్రయాలు జరిపేవారు వాటిని నిలిపివేయాలి. ప్రభుత్వం చైనా మాంజాల విక్రయాలను నిషేదించడం జరిగింది. చైనా మాంజా వల్ల ప్రజల ప్రాణాలు, పక్షులకు హాని జరిగే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి. చిన్నారులు, యువత గాలిపటాలు ఎగురవేసేందుకు డాబాలు ఎక్కే క్రమంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.

## పోలీస్ కానిస్టేబుల్ పై అల్లరి మూకల దాడి

(మొదటి పేజీ తరువాయి... )

చేసిన రౌడీ మూకలు మాత్రం నియోజకవర్గ ఎమ్మెల్యే అనుచరులను ఆశ్రయించి పైరవీలకు తెరలేపుతున్నట్లు సమాచారం. గతంలో కొందరు రౌడీషీటర్లు స్థానికుల పైన విచ్చలవిడిగా బెదిరింపులకు పాల్పడి భయభ్రాంతులను చేసేవారు. దీనికి పోలీసుల వాళ్ల తరహాలో కౌన్సిలింగ్ లు ఇచ్చిన దాఖలాలు చాలానే ఉన్నాయి. అవి మరిచిన రౌడీ మూకలు, ఆకతాయిలు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో పోలీస్ ల పైనే దాడి చేయడం అందరి నిర్వీర్యపోయేలా చేస్తుంది. ఇలాంటి వ్యక్తులకి కొందరు రాజకీయ నాయకులు కొమ్ములు కాయడంతో పట్టణంలో రౌడీ మూకలు అడ్డగోలుగా రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై పోలీసులు ఘాటుగా స్పందించి తమదైన శైలిలో చర్యలు తీసుకుంటే మరో ఆకతాయి పోలీసుల మీద దాడికి పాల్పడరని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఈ దాడి సంఘటన వెనుక కొందరి ఇసుక మాఫియా హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఉదయ్, పవన్, ప్రమోద్ లపై మూడోవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది.

## అంధకారంలో గొల్లగూడెం బ్రిడ్జి రహదారి



**అశ్వాపురం, జనవరి 12, ప్రజాజ్యోతి**

అశ్వాపురంమండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామం సరిహద్దులోని గొల్లగూడెం బ్రిడ్జి వద్ద వీధిలైట్లు లేకపోవడం వల్ల చాలా ప్రమాదకరంగా మారింది ప్రధాన రహదారి కావడంతో మణుగూరు నుంచి వచ్చే బస్సులు, పెద్ద పెద్ద వెహికల్స్, గొల్లగూడెం బ్రిడ్జి గుండా నడుస్తూ ఉంటాయి. గొల్లగూడెం బ్రిడ్జిజంక్షన్ వద్ద వీధిలైట్లు లేకపోవడం వల్ల ఆ జంక్షన్ అంధకారంలో ఉంది. దీనివల్ల ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జంక్షన్ కావడంతో సీతారాం ప్రాజెక్టు సంబంధించిన వెహికల్స్ ప్రాజెక్టు నుంచి ఆఫీస్ కి వెహికల్స్ తిరుగుతూ ఉంటాయి అదికాక చింతిరియాల గ్రామం నుంచి ప్రజలు ఆ బ్రిడ్జి గుండా ప్రయాణం చేస్తూ ఉంటారు. గోదావరి వైపు సీతారాం ప్రాజెక్టు ఉండడంతో టిప్పర్లు లారీలు తిరుగుతూ ఉంటాయి , ఉద్యోగ నిమిత్తం రాత్రి పగలనక గొల్లగూడెం ప్రజలు సీతారామపురం ప్రజలు ప్రయాణం చేస్తూ ఉంటారు. ఆ జంక్షన్లో చీకటిగా ఉండడంతో చాలా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అది కాక దూరప్రాంతాల నుంచి వచ్చే లారీలు, మరియు పెద్ద పెద్ద వెహికల్స్ రాత్రి సమయంలో ఆ జంక్షన్ వద్ద వెహికల్స్ ఆపి సేద తీసుకుంటూ ఉంటారు. అక్కడ చిమ్మ చీకటి ఉండడంతో వీధి లైట్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా కనబడుతుంది.మణుగూరు నుంచి భద్రాచలం, కొత్తగూడెం రాకపోకలు జరుగుతూ ఉంటాయి టూ వీలర్స్, పెద్ద వెహికల్ ప్రయాణిస్తూ ఉంటాయి. సాయంత్రం 8 అవ్వగానే చిమ్మ చీకటి అయోమయంలో మండల ప్రజలు అశ్వాపురం మండలం కావడంతో ఆదారి గుండా నిత్యఅవసర వస్తువుల కోసం ప్రయాణం చేయడం జరుగుతుంది. అక్కడ వీధిలైట్లు లేకపోవడంతో ప్రధాన రహదారి అంధకారంగా ఉంటుంది. ఆ దారి గుండా ప్రయాణం చేయడం నరకయాతనగా ఉందని సంబంధిత అధికారులు స్పందించి ఆ యొక్క రహదారికి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నా మండల ప్రజలు.

## కోడి పందెం స్థావరాలపై పోలీసుల దాడి

**ములకలపల్లి, జనవరి 12, ప్రజాజ్యోతి:**

మండలంలోని గుండాలపాడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరం పై ఆదివారం ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మంపేట శివారులో కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి కోడిపందాలు ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి నాలుగు కోడిపుంజులు, రెండు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్లు ,2000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని, సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దు

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హెచ్చరిక

**జూలూరుపాడు, జనవరి 12 (ప్రజా జ్యోతి):**



జూలూరుపాడులో సబ్ మార్కెట్ యార్డ్ సమస్యలతో ఉన్న విషయం విధితమే అటు బయ్యర్లకు ఇటు హమాలీలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆదివారం బయ్యర్లు ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. గతకొన్ని రోజుల క్రితం కొందరు మార్కెట్ యార్డ్ కి వచ్చి ప్రతి కొనుగోలు చేయవద్దని ఇక్కడ కొన్ని చట్టాలు ఉన్నాయని విద్యుత్ సౌకర్యం ఎట్లా కల్పించారు అనే విషయాలపై ప్రశ్నిస్తున్నారని, ఆ సమయంలోనే యార్డుకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అటు బయ్యర్లు ఇటు హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ బయ్యర్ల ఎదుట విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్తును పునరుద్ధరించాలని ఆదేశించారు. బయ్యర్లు, హమాలీలు వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 1/70 యాక్ట్ ను అడ్డుపెట్టుకొని ఎవరు ప్రవర్తించరాదని అభివృద్ధి జరగడమే ముఖ్యమని అన్నారు. కొందరు కుల సంఘాల పేరుతో అటు బయ్యర్లను విద్యుత్ అధికారులను ఇబ్బందులు పెట్టకూడదని గిరిజనులు, zగిరిజనేత రులు అనే భావ న తీసుకురావాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ రాజ్యంలో అందరూ కలిసిమెలిసి వ్యవహరించాలని అన్నారు. జూలూరుపాడు లో పూర్తి శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నానని, త్వరలోనే ప్రతి మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకువస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోపక్క వందలాది మంది హమాలీలు మార్కె ట్ యార్డుని నమ్ముకొని పని చేస్తున్నారని వారందరి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాం గ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు, బయ్యర్లు అన్వర్, తొండెపు నవీన్, పెండ్యాల రాము, హమాలీల నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11న ప్రారంభమయ్యే రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయండి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెడ్పిటిసి హనుమంతరావు

**ఆళ్ళపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో రెక్కల రామక్క వేల్పు జాతర సన్నిధిలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో ఆదివారం కొమరం రాంబాబు ప్రభుత్వ టీచర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. తొలుత గర్భగుడిలో కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య, మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, ఏఈఓ లక్ష్మణరావు, సత్యనారాయణ, కొమరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఫిబ్రవరి నెల 11 నుండి 15 రోజులపాటుగా రెక్కల రామక్క జాతరను నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి రాష్ట్రాలలోని కొమరం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రెక్కల రామక్క ఫిబ్రవరి 11న మండ మెలుగుట, ఒక్క పొద్దుల ఆచారం, నిండు జాతర వనం దేవతను ప్రవేశించడం, మొక్కులు చెల్లించుట, అమ్మవారిని వన ప్రదేశానికి పంపించడం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం



జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11న జరుగు జాతరలోపు, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో క్షేత్ర పరిశోధన చేసి పుస్తకం రాసి చరిత్ర నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు శంకర్ నరసింహారావు, అబ్బయ్య, కాంతారావు, నరసింహారావు పిసి రామారావు, రామ్మూర్తి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, రఘుపతి, వెంకటేశ్వర్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**భద్రాచలం టౌన్, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం పట్టణం లోని బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీ బండారు శరత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఎం సింధుజ హాజరయ్యారు. బహుమతి ప్రధానోత్సవ సభలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని, మహిళల అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో పేరు ఉందని అన్నారు. ముగ్గుల పోటీల సందర్భంగా మహిళలు అందరూ ఎంతో పోటీపడి ముగ్గులు వేశారని కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారందరికీ విజేతలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి డి అక్షయ, రెండవ బహుమతి కే దుర్గా, మూడవ బహుమతి పి తేజస్విని కీ బహుమతి ప్రదానం చేశారు. లయన్ లేడీ ఎం సీతారత్నం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు, ముగ్గుల పోటీలకు జడ్జిలుగా కే లక్ష్మి, అపర్ణ, పి సునీత వ్యవహరించారు. బండారు శరత్ బాబు, గడ్డం స్వామి, ఐద్వా నాయకులు డి లక్ష్మీ, ఎన్ లీలావతి, జి నాగలక్ష్మి వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, బండారు సరస్వతి జీ పద్మావతి



సిహెచ్ విశాలాక్ష్మి సిహెచ్ మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి డి అక్షయ రెండవ బహుమతి కే దుర్గా మూడవ బహుమతి పి తేజస్విని గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఫిరోజ్, జీనుగు నాగేందర్ రావు, రవి, రషీద్, పీవీ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని శారద విద్యానికేతన్ హై స్కూల్ లో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులందరూ తమకు విద్యాబుద్ధులు నిలపడం వల్లనే తామందరము ఒక స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:**

ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్తున్న మార్గ మధ్యలో జెండాల వాగు సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి భారీ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడు మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఎట్టి నరేష్ గా గుర్తించారు.

## వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి శ్యామ్



**మణుగూరు, జనవరి 12, (ప్రజాజ్యోతి):**

మణుగూరు మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడుగా మిట్టపల్లి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కమ్యూనిటీ హాల్ లో గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఆర్.సి.శ్రీలత, ఐపీసీలు పెండ్యాల రోజా, బండారు నరసింహా రావు చేతుల మీదుగా కాలర్, బ్యానర్ అందజేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లా డుతూ వృత్తిలో రాణిస్తూనే కులమతాలకు అతీతంగా వాసవీ క్లబ్ లో సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ సేవలను విస్తరించేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకారం అందించిన దోసపాటి వెంకటేశ్వరరావు, బండారు నరసింహారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు కంకటాల సాయి, స్వరా జ్యం, సుగ్గల ఇందుమతి తదితరులు ఉన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఆళ్ళపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని ప్రజాజ్యోతి రిపోర్టర్ ఈశ్వరరాజు సద్గుణాచారితో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రజాజ్యోతి 2025 క్యాలెండర్ ఆదివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. మండల సమస్యలను అనునిత్యం పత్రికా కథనాలతో పరిష్కరిస్తూ, ప్రజలకు వెలుగులు నింపుతున్న ప్రజాజ్యోతి దినపత్రిక సమాజంలోనూ, ఇటూ మార్కెట్లోనూ దూసుకుపోతుందని వారు కొనియాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యవారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ, నిక్కచ్చిగా నిస్సందేహంగా నిరంతరాయంగా కథనాలను ప్రచురిస్తూ, పనిచేస్తున్న ప్రజాజ్యోతి రిపోర్టర్ విధి విధానాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు. కొమరం వెంకటేశ్వర్లు. పాయం నరసింహారావు, సత్యనారాయణ, వ్యాపారవేత్త తాటికొండ వెంకటాచారి, మాజీ సర్పంచులు శంకర్ బాబు, నరసింహారావు, భాస్కర్, రాంబాబు టీచర్, మండల సీనియర్ పాత్రికేయులు పరమ ప్రభాకర్, బోడకుంట బిక్షం, కోతి శేఖర్, అంబోజు ప్రవీణ్, సదానందాచారి, కొమరం వెంకటేశ్వర్లు, సతీష్ బోడు ఎస్ఐ శ్రీకాంత్ స్థానిక ఎస్ఐ రతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తాళ్ల గొమ్మూరులో ముగ్గుల పోటీలు



**బూర్గంపహాడ్, జనవరి 12 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగగా పిలవబడే మకర సంక్రాంతి పండుగని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్ల గొమ్మూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామంలో ఉండే మహిళలందరికీ ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా గ్రామంలో ఉండే మహిళలకి ముగ్గుల పోటీ నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. పూర్వం పండుగ సందర్భంగా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసి పండుగ చేసుకోవడం సంతోషంగా ఉండేదని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉండే మహిళలంతా కలిసి ఒకే చోటకు చేరుకొని రంగవల్లులు దిద్దుతూ పండగ వాతావరణం తీసుకు రావడం శుభ సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తాత మాధవి లత, బెల్లం కొండ వాసుదేవరావు, ప్రసాద్ రావు తదితరులు మాట్లాడుతూ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను విడిచి పెట్టకుండా మకర సంక్రాంతి యొక్క ప్రతిష్టను తెలుపుతూ గ్రామంలో ఉన్నటువంటి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించాలని తేజావత్ రాము, అరుణ యొక్క ఆలోచన గొప్పదని కొనియాడారు. గ్రామంలో ఉన్నటువంటి తేజావత్ రాము అరుణ దంపతులు బహుమతుల సేకరణ చేసి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు పద్మావతి, వసుంధర సహకరించడం జరిగింది. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఆహ్లాదకరంగా జరిగిన ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా కె జ్యోష్న, ద్వితీయ బహుమతి విజేతగా నీలిమా రెడ్డి, అక్షరకాగా మూడో బహుమతి విజేతలుగా కావ్యశ్రీ, శ్రీసాయి ప్రియ గా నిలిచారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసనపల్లి బేబీ, ఉమా మహేశ్వరరావు, నారాయణరెడ్డి, నరేష్, బద్రు, లాలయ్య, లక్ష్మి, సాంబ, మాధవి, మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులుగా ముత్యాల శ్రీనివాస్



**భద్రాచలం టౌన్, జనవరి 12(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం అధ్యక్షులుగా ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ గా నిడదవోలు నాగబాబుని రాష్ట్ర ఎన్నికల అధికారి యాదల లక్ష్మీనారాయణ సిఫారసు మేరకు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ ని మరింత ముందుకు తీసుకువెళతాం అని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మా రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు అవులసుబ్బా రావు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**బూర్గంపహాడ్, జనవరి12 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారంతో భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొక్క నాటి స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రతి ఒక్కరికి పెన్నులు అందజేయటం జరిగింది. రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొండ్రు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానంద గొప్పతనాన్ని యువకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు భూక్యా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివేకానంద భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ బూర్గంపాడు మాజీ వాలంటీర్, ఆర్గనైజేషన్ అధ్యక్షులు బానోత్ వెంకటేశ్వర్లు, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బీరకా సాయి శ్రీను, స్థానిక వ్యాపారవేత్త సింగం శరత్ రెడ్డి, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన - ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, జనవరి 12, ప్రజాజ్యోతి:** గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీద వారి స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఉద్యోగులు నూతన ఉత్సాహంతో పని చేయాలని, సంఘం పక్షాన ఎల్లవేళల ఉంటానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాదావత్ శ్రీను, ప్రధానకార్యదర్శి జాటోత్ వీరన్న, కోశాధికారి జర్పుల దేవసింగ్, రాష్ట్ర కార్యదర్శి జి .శ్రీను, సంఘ నాయకులు, ఎం రమేష్, బి వీరన్న, హీరాలాల్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**టేకులపల్లి, జనవరి 12, ప్రజాజ్యోతి:** స్వామి వివేకానంద జయంతి వేడుకలను 162 వ సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి బిజెపి టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాతీరామ్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజంలో మంచి మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని గంజాయి డ్రగ్స్ కు బానిస కాకుండా మంచి మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ మండల అధ్యక్షులు తేజావాత్ శంభు, అప్పారావు, సురేష్, నరేష్, సూర్య, బాల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేస్తున్న పుణ్యానాయక్**



**టేకులపల్లి, జనవరి12 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో నిగ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ పుణ్య నాయక్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా ఆదివారం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో యువతులు, మహిళలు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బోడ పుణ్య నాయక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి బ్రహ్మాచారి, బానోత్ సక్రు, శ్రీనివాస్, బోడ సరిత, మోహన్ రావు, మౌలానా, గుడిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ వస్తువుల వినియోగాన్ని మానండి

**ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:** ఇంట్లో మనం వాడుతున్న కల్తీ, కెమికల్ వస్తువులను పూర్తిగా వినియోగించడాన్ని మానాలని ఐఎంసి ప్రతినిధి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ సూచించారు. ఆదివారం స్థానిక 24 వ వార్డులో జరిగిన ఆయుర్వేదంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మనం పీల్చే గాలి, నీరు, తింటున్న ఆహారం కూడా పూర్తి కల్తీమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, కూరగాయలను పురుగు మందులతో పండిస్తున్నారని, వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. ఉదయం లేచిన దగ్గర నుండి పేస్టు, సబ్బులు, షాంపులు, మనం వాడుతున్న ఆయిల్, ఉప్పు, ఇవన్నీ కూడా కెమికల్స్ తో కూడుకున్నాయని, వీటిని వాడకం వల్ల షుగర్, బిపి, థైరాయిడ్, మలబద్ధకం, పిసిఓడి తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలంటే ఆయుర్వేద వస్తువులు, మందులను వాడడమే శరణ్యమని తెలిపారు. మనిషి పుట్టక ముందే ప్రకృతి ఉన్నదని, ప్రకృతి నుండి వచ్చే అనేక ఔషధ మొక్కల నుండి ఆయుర్వేద వస్తువులు,



మందులను ఐఎంసి కంపెనీ ఉత్పత్తి చేస్తుందని, అవి మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయుర్వేదాన్ని వాడి అందరూ ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సారయ్య, రాజారాం, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవి, ఐఎంసి ప్రతినిధులు మాటేటి మధు, కల్లేపల్లి రవి, సరికొండ ప్రసాద్, తాడూరి రాజశేఖర్, బత్తుల రాధాకృష్ణ, గౌరిశెట్టి విజ్ఞాన్, సలీమ్ పాల్గొన్నారు.

## శుభోదయ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఇల్లెందు, జనవరి 12, ప్రజాజ్యోతి:** శుభోదయం హై స్కూల్ లో 2004 –05 సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తరువాత ఆదివారం అందరూ ఒకచోట చేరి సందడి చేశారు. వారి తీపి జ్ఞాపకాలు, మధుర స్మృతులను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సత్కరించారు. కుటుంబ, ఉద్యోగం, ఇళ్లు, కుటుంబ సభ్యుల వివరాలను చెప్పుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.



# రామకృష్ణ మఠం లో స్వామి వివేకానంద జయంతి

**భద్రాచలం టౌన్, జనవరి 12(ప్రజాజ్యోతి )**




ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి దమయంతి ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, సర్వమత సమ్మేళనాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని,యుకులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మఠం సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ బస్వోజు వెంకటేశ్వర్లు, గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తులు స్వామి వివేకానంద ఒకరని, నేటి యువత అతను ఆదర్శ ప్రాయుడని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎల్ కాంతారావు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, పార్థసారథి, సుబ్బరాజు రాంబాబు రామరాజు తదితరులతో పాటు మారుతి నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఉద్యమ నాయకుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు అభినందనీయం

## ..కాకా రమేష్

**దమ్మపేట, జనవరి12(ప్రజాజ్యోతి );**



ఆదివాసీ ఉద్యమ వీరుడు గోండు బొబ్బిలి, ఆదివాసీ హక్కుల పోరాట యోధుడైన మహనీయుడు కొమరం భీం జయంతి , వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తాం అని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివాసీల సమాజం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆదివాసీ యువ నాయకులు, దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ తెలిపారు. ఆదివాసీల ఎన్నో ఏళ్ల నాటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాల వ్యవధిలోనే నెరవేర్చిందని ఈ సందర్భంగా రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి ఆదివాసీ సంఘాలు కొమరం భీం జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని గత ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని, రేవంత్ సర్కార్ ఆదివాసీ ప్రజల డిమాండ్ ను, చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు రమేష్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఆదివాసీ ప్రజల అభివృద్ధి కొరకు జలప్రభ పథకం ద్వారా ఉచిత బోర్లు, వ్యవసాయ బోర్లకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు పంపిణీ కార్యక్రమం, ఆదివాసీల విద్య, ఉద్యోగం,ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతను కల్పించడం వంటి కార్యక్రమాలను చేపడుతూ ఆదివాసీ సమాజ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీ ప్రజల అభివృద్ధికి చేస్తున్న కృషి గురించి ఎంత చెప్పిన తక్కువే అని కాక రమేష్ అన్నారు. ఈ క్రమంలో ఆదివాసీ సమాజం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తూన్న చిత్తశుద్ధి పట్ల ఆదివాసుల తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లకు అదేవిధంగా ఎస్టీ నియోజకవర్గ శాసనసభ్యులందరికీ ఈ సందర్భంగా కాకా రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాల్వంచ, జనవరి 12(ప్రజా జ్యోతి ):**



పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2012-2013 బ్యాచ్ విద్యార్థులు 12ఏళ్లు పూర్తి కావడంతో కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన గణిత ఉపాధ్యాయులు ప్రభాకరరావు నివాళులు అర్పించారు. అనంతరం అప్పటి పాఠశాల హెచ్ఎం సరస్వతి, వీరభద్రం, సైదులు, రాంబాబు, నాగరాజు, వనజరాణి, మధువాణి, ఉపాధ్యాయులను ఘనంగా శాలువ పూలమాలలతో సత్కరించారు.

# యువకుని పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, జనవరి 12, ప్రజాజ్యోతి:**

ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మరణించిన విషయం తెలుసుకొని వెంకట్యాతండాలో బోడ శ్రీనివాస్ స్వగృహం కు వచ్చి యువకుని పార్థివ దేహానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు. యువకుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్,మండల నాయకులు ఈదిగణేష్, రెడ్యానాయక్, లింగయ్య, వెంకన్న,శ్రీను,తరుణ్,భద్రం,బద్రూ, బానోత్ బద్రు, హేమల, చందు,శ్రీను,శివాజీ,ఇతరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ వయో పరిమితి పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కోవాలి

## :టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు

**ఆళ్ళపల్లి,జనవరి12,(ప్రజాజ్యోతి )**



ఆళ్ళపల్లి మండల విలేకరుల సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడుతూ రిటైర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. ఉద్యోగులపదవి విరమణ వయస్సు పెంచాలనే ఆలోచన మాను కోని, నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలని కోరారు.ఎన్నో ఏడ్ల గా ఉద్యోగం కోసం నిరీక్షస్తున్న నిరుద్యోగులకు ఇది గొడలి పెట్టు లాంటి దని, గత ప్రభుత్వం చేసిన తప్పి దాలను, ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అన్నారు.ప్రస్తుతజీవన పరిణామరేటు పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న 61సంవత్సరాలపదవి విరమణ వయస్సు సరి పోతుందని, కేవలం పదవి విరమణ బెనిపిట్స్,గ్రాట్యూటీ,కమ్యూటేషన్,లీవ్ ఎన్కష్మెంట్, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించ లేకనే ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేయడం విచారకరమని వెంటనే అట్టి నిర్ణయాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు.మార్చి 2024నుండి రిటైర్ అయిన ఏ ఉద్యోగికి, ఉపాధ్యాయునికి ఎలాంటి పదవి విరమణ చెల్లింపులు చేయక పోవడం దురదృష్టకరమని, అది వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని,అనేక ఆరోగ్యసమస్యలు తెస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశాస్త్రీ య మైన పదవి విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు చేయూత నివ్వాలని కోరారు.